# ప్రియ బాంధవుడు

ఉషారాణి భాటియా



పెండిట్లో సందడి ఎక్కువయింది. క్రింది కూర్చున్న పిల్లలంతా మొదలు దాటి పైకి లస్తున్నారు. పిల్లా, పాపలా ముందుకి వస్తోనే న్నారు. సన్నాయి వాళ్ళు చేతులు నొప్పిపుట్టి వాయిద్యం ఆపేశారు. "కంఠే బంధ్నామి" పురోహితుడు చదువుతున్నాడు. అక్షింతల వర్షం జోరుగా కురుస్తోంది.

నా ప్రక్క వెంగళప్పా, తాంబూలా పళ్ళెంలు గుండెలు నిండుగా తగులుతున్నాయి. బయటగా తోళ్ళు ఉడుకు పోతున్నాయి. అసలే పాపం ముందు మంచులున్నాయేమో, కళ్ళు నూరుపట్టు కాలిని పించింది ఆమెకి తలపోంచి చెంపలమీదగా కొట్టు తిరిగాన్నాయి. మొహంతా ఎరుపెక్కి పోతుతోంది. కళ్ళు కొద్దిగా కోపిస్తున్నాయి, పెదవి మూసున్నాయి.

ఇద్దరు ఆడవాళ్ళు ఆమెని బలవంతగా లేవి నిలబెట్టారు. మంగళం ఒక ముత్తైదువ పాట అందుకుంది. సందట్లో నవ్వులు, హాస్యాలూ ఎక్కువయ్యాయి. తాంబూలాలు అందుకుని కొందరు అతిథులు వరలి పోతున్నారు. ఉల్లాసంగా వస్తున్న పెళ్ళి వైభవాలను చెప్పుకుంటూ, వరాలుగా ఎక్కి వెళ్తున్నారు.

నాగలక్ష్మిని ఒక చిన్నగదిలోకి తీసుకుపోయారు. ముసలాళ్ళు, పడుచువాళ్ళు, అమె చుట్టూ చేరి, ముగ్గులాగా, నగలు పొకిలించి చూసి, ఒక్కొక్కరి ఒక్కొక్కరే కోసున్నారు. గదిలోని ఒక్క కిటికీకి అడ్డంగా పిల్లలు నిలబడి చూస్తున్నారు.

ఉష్ణం మూలాలా నాగలక్ష్మి దన్నుపై తివాచీ మీద కూలబడింది. ఎవరో విసనకర్ర తెచ్చారు. "అమ్మడూ! మంచి నీళ్ళు...." గ్లాసు పెదిమల కడిచేసున్నారు.

మెడకాళ్ళకి బాగా దగ్గరగా అన్ని, తల కిందికి వాల్చుకుని, నాగలక్ష్మి తన నీ పేచుల వంకచూస్తోంది. కళ్ళ మంట తగ్గింది. కానీ తల భారంగా వుంది. ఒళ్ళంతా తేలిపోతోంది. సొంత ఆలోచనలంటూ రానివ్వకుండా చుట్టూ రణగొణ ధ్వని. "కాస్సేపు దాన్ని ఒంటరిగా వుండనివ్వండి ఏమిటీ కాకిగోల.." ఎవరో గట్టిగా అదిలిస్తున్నారు.

"ఆ! ఇంకేం ఒంటరితనం! ఇకపై తో ...

పోయింది. ఇక మొదలెట్టారంటా ఆటలు....' కోకిలా నవ్వుతున్నారు వదుచు వాళ్ళు. స్నేహితురాలొకత అన్నాయి, నాగలక్ష్మిని ప్రేమగా వాటేసుకుంది.

ఆమె తల యింకా కిందికి దిగిపోయింది. శివాసీ పీనులు ఆమె కళ్ళకి స్పష్టంగా, దగ్గిరగా కనిపిస్తున్నాయి. ఆమె కనుకొలకుల్లో రెండు నీటి చుక్కలు నిలిచాయి.

"వాళ్ళు అంటున్నది నిజమేనా? తనకి ఒంటరితనమంటూ యిక వుండదా? నిత్యం ఒక తోడు, నీడ లభిస్తుందా?"

నాగలక్ష్మి మనసు పురకలు వేస్తోంది. శరీరం పులకిస్తోంది. ఆలోచనలు వూహా ప్రపంచంలో విహరిస్తున్నాయి.

నాగలక్ష్మి పెద్ద చదువులు ఎరగదు. కలవారి యింట్లో పుట్టినా, పెద్ద కుటుంబం కావటం మూలాన, ఆమె పెళ్లి కొన్ని సమస్యల్ని సృష్టించి, తాత్సారం చేసి, ఒడ్డు చేరుకుంది. నాగలక్ష్మి ఈ రోజు కోసరం ఎదురు చూసినా, పెళ్లి గురించి ఆమె నిశితంగా ఆలోచించి వుండ లేదు. అందుకే, అనాయకంగా ఆనందంగా వూగిపోతోంది ఆ లేత హృదయం.

* * *

ఆ గది విశాలంగా వుంది. ఆ గది నానుకుని మరో చిన్న గది. ముందు చిన్న వసారా, పూల కుండీలవీ పెట్టుకునేందుకు ఖాళీస్థలం—వంటింట్లో పొందిగ్గా అమర్చిన స్టీలు గిన్నెలు—గోడకి తగిలించిన పెద్దసైజు పెళ్లి ఫోటో—కాగితం పూల కుండీలు—గుమ్మాలకీ, కిటికీలకీ పూల పూల పరదాలు—మూల బల్లమీద ఫిలిప్స్ రేడియో—ఇది నాగలక్ష్మి ఆనంద నిలయం. రెండు హృదయాలు కలసి వూహించుకుని, సరదాపడి, నిర్మించుకున్న యిల్లు. ఆ యింట్లో సాయంకాల మయింది. బైట వెలుతురు పల్చబడుతోంది. సన్నగా గాలి ప్రారంభమయింది. తలుపు వోరగా నిలబడి పనిమనిషి అప్పలమ్మ కేకవేసింది "తలుపేసుకోండి అమ్మగారూ! వెళ్ళొస్తాను."

నాగలక్ష్మి తలుపేసుకుంది. రేడియో ఆన్ చేసి, ముందు గదిలో దీపం వేసింది. చెంపల దగ్గిర జుత్తు సర్దుకుంటూ అద్దం ముందుకి వెళ్లింది. జడ కాస్త వదులు చేసుకుని పైపైన దువ్వుకుంది కాటిక సరి చేసుకుని, నలిగిన చీర ఒంక వోమాటు చూసుకుంది. అద్దంలో ప్రతిబింబం ఆమెకి తృప్తికరంగానే వుంది. పాపిడి దగ్గిర విడిగా కనపడుతున్న తెల్ల వెంట్రుకలను లాగి కింద పడేసింది. నల్లగా వుంటేనేం బాగానే వున్నాను' అంటూ మనసు దిటవు చేసుకుంది.

హాల్లోకివచ్చి కాస్సేపు పడక్కుర్చీలో కూర్చుంది. పత్రికలు ఒక్కొక్కటే తెరిచి చదవసాగింది. కానీ ఆమె చెవులు మటుకు వీధిలో ఏ చప్పుడయినా, రిక్కించుకుని వింటున్నాయి. పత్రికల్లోని కథలు త్వరత్వరగా ముగిసి పోతున్నాయి. వాటి సారాంశం ఒకేలాగా యిది. ఒక యువకుడికి పాత ప్రియురాలు హఠాత్తుగా రైల్లో కనుపించింది. ఆత్మహత్య చేసుకోబోయిన వో యువతిని ప్రేమించి—రక్షించాడు. గయ్యాళి అత్తగారి కాళ్లమీద వొంగిన పడి కోడలు హృదయపరివర్తన తెచ్చింది.— నాగలక్ష్మి కేమిటో విసుగ్గా వుంది. రేడియోలో వార్తలు అయిపోయాయి. "రాజా... నా రాజా" సినిమా పాటలు అందుకున్నాయి.

బైట చీకటి చిక్కనయింది. దూరాన బస్సు హారన్లు తప్ప, వీధిలో సందడి తగ్గిపోయింది. నాగలక్ష్మి కాస్సేపు కళ్లు మూసుకుని, ఈజీ చైరులోనే ఒత్తిగిలి పడుకుంది. ఏమిటో నిద్ర వస్తున్నట్లనిపించింది. లేచి పడగ్గదిలోకి వెళ్లి, దిండు సరి చేసుకుని పడుకుంది. కానీ శరీరానికి మంచం తగలగానే, నిద్రంతా మాయమయి, లేపి బుద్ధి వేసింది.

కానీ మరి కాస్సేపు కళ్లు మూసుకునే పడుకుంది. అయినా కళ్లు తెరచినట్టే వుంది. అలాగే గోడకేసి కళ్లప్పగించి చూస్తోంది. ఆ తెల్లని గోడా, కిటికీ తెరలూ అసలు కదలిక లేనట్లే వున్నాయి.

ఇంతలో వీధిలో చప్పుడయి, నాగలక్ష్మి చప్పున లేచింది. ఆతురతతో గొళ్లెం తీసింది. సైకిలు వోరగా పెడుతూ, భూషణం యిటు తిరిగాడు. కుడి చేతిలో పెద్ద సంచీ గళ్ల పంచ, దానిమీద పొడుగాటి పల్చని లాల్చీ, అభిమానం పుట్టిపడుతున్న చూపులు— అతను సంచీని నాగలక్ష్మికి అందివ్వబోయాడు.

"ఏమిటిది?" అంటూ నాగలక్ష్మి అతని భుజం మీంచి వీధిలోకి చూస్తోంది

"మామిడి పళ్లు. పంతులు గారు యిచ్చిరమ్మన్నారు."

నాగలక్ష్మి తలుపు రెక్కలు తెరిచి అతనికి దోవ యిచ్చింది. పళ్లు బోర్లించి, సంచీ తిరిగి యిద్దామని, వంటింట్లోకి వెళ్లింది తిరిగి వచ్చేటప్పటికి, భూషణం ఆత్రంగా పత్రికల్లోకి చూస్తున్నాడు.

"అలా నిల్చున్నారేం! కూర్చోండి!" అంది.

"పంతులుగారమ్మాయి పరీక్షా ఫలితాలు వచ్చాయా?" అంటూ మాటలు కలిపింది. "చాలా దూరం సైకిలు తొక్కి వచ్చారు. అలసిపోయి వుంటారు." అంటూ యింకా నిలబడేవున్న భూషణానికి కుర్చీ చూపింది.

అతను ఒద్దికగా కూర్చున్నాడు.

"మా పిన్నిగారు బెజవాడ వెళదామను కొంటున్నారు. మీరూ పుట్టింటికి వెళ్లి చాలా రోజులు అయాయట...."

నాగలక్ష్మి అతనికేసి చూడటం లేదు. కిటికీ లోంచి వీధిలోకి చూస్తోంది. ఆమె కళ్ళు కొద్దిగా ఎర్రగా వున్నాయి. భూషణం ఏదో చెప్పుకుపోతున్నాడు. మధ్యలో ఆగి,

"అన్నయ్య గారింకా రానట్లు వుంది. పోనీ నన్ను కాస్త తోడు కూర్చోమంటారా?" అన్నాడు సంకోచంగా.

"ఊ" అంటూ నాగలక్ష్మి అతనికేసి చూసింది.

ఇలా భూషణం అడగటం, నాగలక్ష్మి "ఊ" కొట్టడం యిది మొదటిసారి కాదు. ఆ పంతులు నాగలక్ష్మికి ఆప్తుడు కాదు అతని భార్య ఆమెకి పిన్నీ కాదు. ఏదో ఒక వూరివారు కావటం వల్ల, ఆప్యాయతలు పెరిగాయి అంతే. కానీ పంతులు కింద పనిచేసే ఈ భూషణంమటుకు నాగలక్ష్మి బాగోగులు కనుక్కుని పోయే శాశ్వత రాయబారిగా వుండిపోయాడు.

వచ్చినప్పుడల్లా భూషణం తెగ ఖబుర్లు చెబుతుంటాడు. నాగలక్ష్మి కాస్సేపు వింటుంది. కాస్సేపు పరధ్యాన్నంగా బైటికి చూస్తుంటుంది. కాస్సేపు తనూ మాటలు కలుపుతుంది మధ్య మధ్య నవ్వుతుంది.

తొమ్మిదయేసరికి భూషణం లేస్తాడు. అతను రైల్వేగేటు దాటి దూరం వెళ్లాలి. చీకట్లో సైకిలు తొక్కి అక్కడికి చేరుకునేసరికి ఆకలి, నిద్ర ముంచుకొస్తాయి. సరే అయితే, నాగలక్ష్మి అతనికి కప్పు కాఫీ యిస్తుంది గానీ, యింకా వుండిపో మనగలదా?

భూషణం వెళ్లిపోయాక, రేడియో కాస్సేపు మోగి శలవు అడుగంటింది వీధిలో దీపాలు ఆరిపోతాయి. గూర్ఖా కర్ర కొట్టుకుంటూ వస్తాడు. నాగలక్ష్మికి యిక ఆకలి వుండదు. నిద్ర, అలసట లాటి మబ్బు ముసురుకుంటుంది సగం భూమి మీదా, సగం ఆకాశంలో తేలుతున్నట్టున్న ఆ సమయంలోనే తలుపు చప్పుడవుతుంది.

* * *

"నువ్వింకా భోంచెయ్యలా? వెర్రిగాడ! చాలా పొద్దయింది"

నాగలక్ష్మి కూరగిన్నె దగ్గిరగా తోసింది

"ఇవాళ మా చీఫ్ బొంబాయినుంచి వచ్చాడు. పార్టీ అదీ వచ్చానుకో!" నాగలక్ష్మి మజ్జిగ పోసుకుంది "చూడు! పొద్దున్న నన్ను త్వరగా లేపు. పైల్సు చూసుకోవాలి" నాగలక్ష్మి అతని చేతికి నీళ్లు, తువ్వాలు అందించింది

వంటింట్లో గిన్నెలు సర్దుకుంటుంటే, పడగ్గదిలో దీపం టక్కున ఆర్పిన శబ్దం వినపడింది. వీలయినంత నిశ్శబ్దంగా వంటిల్లు సర్దుకుని, తనూ ఆ చీకటి గదిలో ప్రవేశించింది నాగలక్ష్మి.

* * *

బొంబాయి నుంచి వచ్చిన చీఫ్ వారం దాకా వెళ్ళలేదు. ఆఫీసులో భారీ ఎత్తున సెమినార్ జరిగింది. ఇనస్పెక్షను, ఆడిట్ ప్రారంభమయింది. స్నేహితుల బలవంతంమీద క్లబ్బుకి వెళ్ళక తప్పటము లేదు. ఈ మధ్య పాత స్నేహితుడొకడు తన సొంత పని అంటగట్టాడు .

ఇవన్నీ నాగలక్ష్మి కూరగలు తరుగుతూ, గిన్నెలు బోర్లిస్తూ, కాఫీలు అందిస్తూ రోజూ వింటోంది. ఈ రోజు ఏం జరిగి వుంటుంది? అని తను విన్న వాటి నుంచే వూహించటం ఆమె యిప్పుడు కొత్తగా నేర్చుకుంది. ఎందుచేతనంటే, కొత్తగా వింటున్నవన్నీ ఆమెకి పాతవిగానే తోస్తున్నాయి ఒక ఉత్సుకతా, ఆశ్చర్యం, ఆగ్రహం, విచారం— ఇలాటి ఏమీ రావటం లేదు మనసులో. అలాగని ఆ మనసు నిదురా పోవటం లేదు. మౌనంగా ఆలోచిస్తున్నది. ఇకముందు ఎదురు చూడవలసిన దాన్ని

# ప్రియ బాంధవుడు

సూర్యా? నిమిటేని? ఎలా వుంటుందది? నాగలక్ష్మిని ఆరాటంగా వుంది.

*    *    *

భూషణం తరుచు వస్తున్నాడు. ఈ మధ్య దాదాపు రోజూ వస్తున్నాడు. నాగలక్ష్మి దైనందిన చర్యలో అతని సైకిలు చప్పుడు విని, తలుపు తీయటం ఒక భాగమయి పోయింది.

ఒకసారి నాగలక్ష్మికి జ్వరం వచ్చి, మూలుగుతుంటే భూషణం పరుగెత్తి వెళ్ళి మందు పుచ్చుకొచ్చాడు. మరో మాటు ఆమె తలనొప్పి అంటే, విక్సు రాస్తా, నన్నాడు. నాగలక్ష్మి పరధ్యాన్నంగా వుంటే, ఆమెని మరిపించటానికి శతవిధాల ప్రయత్నిస్తున్నాడు.

అలాటి భూషణం ఓ వారం రోజులు వరుసగా రాకపోతే, నాగలక్ష్మికి చిరాకు కలిగింది. అతను కనపడంగానే తెప్పి పొడిచింది.

"మీ పుణ్యం వుంటుంది. నన్ను కోప్పడకండి గొప్పింట పుట్టారు ఆఫీసరుగారి ధర్మపత్ని అయితే! నా అనామకుడి కోసరం మాట పడతారా?" భూషణం ఆ రోజు నాగలక్ష్మితో జాజా కోప్పడ్డాడు. నీతులు చెప్పాడు.

"లోకులు కాకులండీ! అనాయకుర్ని వెంట తిప్పుకుంటారు వాళ్ళు కూతురు అప్పయ్యగారి చెవిన పడితే యింకేమన్నా వుందా?"

నాగలక్ష్మి పిచ్చిదానిలా ఆతని వంక చూసింది.

"మీ తమ్ముడూ! నాకు సొంతవాళ్ళు పట్టు లేరు వాళ్ళందర్ని సింహాలోకే వదిలేశాను! వాళ్ళ కోసరమని చివరికి మిమ్మల్ని కూడా పోగొట్టు కోవాలా?"

నాగలక్ష్మి కన్నుల నీరు ఉబికి వచ్చింది మధ్య మధ్య 'చివరికి నిమ్మళ్ళి కూడా" అంటోంది

నాగలక్ష్మి వాలకం భూషణంలో దడుపు పుట్టించింది అతనికి మాటలు పోయాయి బుర్ర తిరిగిపోయింది అలాటి సంఘటన అతని జీవితంలో యిదివరకు ఎన్నడూ జరిగివుండలేదు దాన్ని అర్థం చేసుకుని, ఎలా ఎదుర్కోవాలో కూడా అతనికి తెలియలేదు.

కానీ భూషణం పిరికివడలేదు. హృదయమున్న అతని ఛాతీ రెపరెపలాడింది. నాగలక్ష్మిని ఒంటరిగా వదలి పోయేటంత పాషాణుడు మటుకు కాలేక పోయాడు.

*    *    *

రైలు పట్టాలమీద దూరంగా ఎర్రదీపం వెల్గుతోంది. వీధిలో దీపాలులేవు. గూర్ఖా కర్ర చప్పుడుతో కుక్కల్ని కప్పిస్తున్నాడు.

భూషణం చిన్న రేకు పెట్టె తీసుకుని యింటి బైటికి వచ్చాడు. సైకిలు బైటపెట్టి, తాళం వేశాడు. "ఒరేయ్ గోపాలం!" అంటూ కేక వేశాడు.

"మళ్ళీ ఎప్పుడు కనపడ్తం?"

గోపాలం సిగరెట్ వెలిగించి, భూషణం సైకిలు వెనుక కడుతున్న పెట్టె వంక చూస్తున్నాడు.

"ఏతోకాలం, ఖర్మం కలిసిరాగా, ఈ హైదరాబాదువచ్చి పడ్డాను. నాలాటి చదువురాని వాడికీ, చిన్న గుమాస్తాగిరీ దొరికి రోజులు వెళ్ళిపోయాయి ఇక ఈ వూరూ, ఈ పనీ విసుగెత్తాయి పల్లెమీద మనసు మళ్ళింది ఉత్తరం ముక్క రాస్తాలే!" అన్నాడు భూషణం. గోపాలం దగ్గర్నుంచి ఒక సిగరెట్ అడిగి తీసుకున్నాడు తాళం చెవి అతని చేతికిచ్చి ఆ చిక్కటి చీకట్లో కలిసిపోయాడు.

*    *    *

భూషణం వేగంగా సైకిలు తొక్కుతున్నాడు. నిశ్శబ్దంగా వున్న వీధులు అతని వేగానికి తోడ్పడుతున్నాయి అతని చేతులు కొద్దిగా వణుకుతున్నాయి పాదాలు బిగుసుకు పోతున్నాయి. సగం కాల్చిన సిగరెట్‌ని అతను కిందపడవేశాడు. ఎదురుగా వస్తున్న లారీలదీపం వెలుగు పడుతూనే అతను కళ్ళు చిట్లించాడు.

తెల్లారిపోయింది. చిరపరిచితమైన వీధిలోకి సైకిలు తిరిగింది. ఆవీధి ఎప్పటిలాగా నిర్మలంగా, చీకటిగా వుంది. భూషణం కళ్ళు ఆశగా మెరుస్తున్నాయి. అతనిగుండె వేగంగా కొట్టుకుంటోంది. కానీ ఎదరయిన దృశ్యం చూస్తూనే, అతను కొయ్యబారిపోయాడు.

ఆ ఇల్లంతా దీపాలతో వెలుగ్గా వుంది. ఇంటి ముందు రెండుకార్లు, ఒక తెల్లవాను నిలిచివున్నాయి. బైట యిరుగుపొరుగు జనం నిల్చుని గట్టిగా మాటాడుకుంటున్నారు. భూషణం సైకిలు దూరంగా నిలిపివేసి, తడబడుతున్న అడుగులతో వాళ్ళని సమీపించాడు.

"సాయంకాలం వరకు బాగానే వుందండీ, పాపం! ఆ తరువాతే మొదలు" అంటోంది ఒకావిడ.

"మరేం! ఏం కేకలు! పిల్లలు హడలిపోయారనుకోండి. అయినా ఈ జబ్బు ఇలాగే ప్రారంభమవుతుందా?"

ఒకామె అడుగుతోంది.

"భర్త కూడా వూళ్ళో లేకపోవటం చాలా అన్‌ఫార్చ్యునేట్! వైర్ యిచ్చాంలెండి. పాపం నర్వస్ ఎటాక్" అంటున్నాడు ఒకఆసామి.

భూషణం ఏదో అడగాలనుకున్నాడు. కానీ అతని గొంతు పూడుకుపోయింది. ఆసరా కోసమన్నట్లు పక్కన వ్యక్తి మీద చెయ్యివేశాడు.

నలుగురు వ్యక్తులు హడావుడిగా ఆ యింట్లోంచి బైటికి వచ్చారు. తెల్లవాను కదులుతోంది. నాగలక్ష్మి కోసరం వెతుకుతున్న అతనికళ్ళు, కన్నీటితో మసకబారిపోయాయి.

నాగలక్ష్మికి ఎప్పుడు పెళ్ళయిందీ, భార్యాభర్తలు ఎంత అన్యోన్యంగా కాపురం చేసిందీ, నాగలక్ష్మి ఎంత మధుర స్వభావం కలదీ, ఆవీధిలో ఎంత కళకళలాడుతుండేదీ— యిలా చాలా ఖబుర్లు, విశేషాలు చెప్పుకుపోతున్నారు అక్కడి జనం. అలా చెప్పుకుంటూనే ఎవరి యిళ్ళకు వాళ్ళు మెల్లిగా చేరుకున్నారు.

భూషణం ఒక్కడే వెనకమిగిలి పోయాడు. సైకిలు పక్కన ఆ కింద చీకట్లో కూర్చుని, శూన్యంగానే ఆ యింటివైపు చూస్తున్నాడు. రుమాలు కోసరం జేబులు తడుముకుంటుంటే, అతని వేళ్ళకి ఎరువుగా రెండు రైలు టిక్కెట్లు తగిలాయి.

"నేను వున్నాను తోడు" అంటూ నాగలక్ష్మి జీవితంలో తను ప్రవేశించి, ఆమె చీకటి బ్రతుకులో, మబ్బులు విచ్చుకునే సమయానికి, ఏం జరిగింది?

అలసిపోయివున్న నాగలక్ష్మి ప్రాణం గిలగిలకొట్టుకుంది. ఆమె హృదయం ముడుచుకుపోయింది. మనసు రాయి అయిపోయింది.

ఇక నాగలక్ష్మికి శాశ్వతంగా మిగిలింది ఒంటరితనమే— ఏ ప్రియబాంధవుడు ఆమెకి అవసరము లేదు.

నాగలక్ష్మి యిప్పుడు ఓ పిచ్చిది.

ఆ నిశ్శబ్దంలో చీకట్లో భూషణం పసివాడిలా బావురుమని విలపించాడు. ●

